కేటీఆర్‌కు కృతజ్ఞతలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి7: బీఆర్ఎస్ పార్టీ శాసన సభ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తన నివాసంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ నాయకత్వం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.

జూ. పంచాయితి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

డైరీ ఆవిష్కరిస్తున్న మారం జగదీశ్వర్, ముజీబ్ తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి7: తెలంగాణ పంచాయితి కార్యదదర్శులు సెంట్రల్ ఫోరం(టీఎన్జీవోస్) ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జాతీయ సదస్సు, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లు హాజరై డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం కార్యదర్శి పి.వెంకట రమణలు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతి కార్యదర్శులకు నాలుగేళ్ల ప్రొబేషన్ పనితీరులో రెండేళ్లకు కటాఫ్ చేసి ప్రమోషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలను గ్రేడులుగా గుర్తించి పదోన్నతలను కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పంచాయతి కార్యదర్శుల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పర్వతాలు, ఫోరం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉద్యోగాలపై స్వేత పత్రం విడుదల చేయాలి

జీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

కాచిగూడ, ఫిబ్రవరి 7: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాలపై సీఎం రేవంత్ రెడ్డి శ్వేత పత్రాన్ని విడుదల చేసి, నిజాయితీని నిరూపించుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని చాదర్‌ఘాట్ సర్కిల్‌లో రాష్ట్ర నాయకులతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్‌రెడ్డి గాలిలోకి వదిలిపెట్టడానికి, దీంతో వేలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారని మండిపడ్డాడు. విద్యార్థుల స్కాలర్ షిప్‌లను రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచాలని, విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి.కృష్ణ, ముత్యాల్ రావు, ప్రశాంత్ నిమ్కర్, సత్యపాల్ సింగ్, భాస్కర్, ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు.

కిషాన్ అగ్రిషోను ప్రారంభించిన మంత్రి తుమ్మల

కిసాన్ అగ్రి షో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

మాదాపూర్, ఫిబ్రవరి 7: వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు రైతులను ప్రోత్సహించేందుకు 'కిసాన్ అగ్రి షో' వంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మాదాపూర్‌లోని హైటెక్స్‌ఎగ్జిబిషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన 'కిసాన్ అగ్రి షో-2025' కార్యక్రమాన్ని కిసాన్ ఫోరం ప్రైవేట్ లిమిటెడ్ కన్వీనర్ నిరంజన్ దేశ్ పాండేతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ నెల 9వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. కంపెనీ ప్రతినిధులు, డీఎం సురేశ్, రాజ్‌కుమార్, రత్నాకర్ రెడ్డి, సేల్స్ టీమ్ పాల్గొన్నారు.

క్లినిక్ ప్రారంభోత్సవంలో అతిథులతో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

సామాజిక సమస్యగా నిద్రలేమి

మాజీ ఎంపీ
బోయినపల్లి వినోద్ కుమార్

మియాపూర్ , ఫిబ్రవరి 7: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని మమత హాస్పటల్‌లో స్లీప్ థెరప్యూటిక్స్ క్లినిక్‌ను ఫ్లోరెన్స్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ లోరెంజో కార్చెట్టా, బోలోగ్నా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పియరో కాండోలీ, థెరప్యూటిక్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎర్రబెల్లి హర్షిణి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులతో కలిసి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిద్రలేమి సమస్య అవగాహన లేకపోవటం ఓ సామాజిక సమస్యగా మారిందన్నారు. ఈ సమస్య కుటుంబాలలోనూ తీవ్రంగా ఉంటోందని, ప్రమాదాలకు దారి తీస్తున్నందున తగినంత అవగాహన కల్పించాలని వినోద్ కుమార్ సూచించారు. తీవ్రంగా మారుతున్న ఈ సమస్యకు తగు శాశ్వత పరిష్కారం వైద్య సేవల ద్వారా చూపుతామని హర్షిణి పేర్కొన్నారు.

సర్వే పూర్తి చేసినా.. డబ్బు లివ్వలే

కుల గణన సర్వే పూర్తి చేసిన అధికారులకు అందని గౌరవ వేతనం

- మేడ్చల్ జిల్లాలో రూ. కోట్లలో బకాయిలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు

నాగారంలో సర్వే తీరును పర్యవేక్షిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా(ఫైల్)

మేడ్చల్, ఫిబ్రవరి 7: 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్నట్లు ఉంది కాంగ్రెస్ పెద్దల తీరు. ఒకవైపు సమగ్ర ఆర్థిక, సామాజిక, కుల గణన సర్వే తప్పుల తడకగా ఉందని దుమారం రేగుతుండగా, మరోవైపు సర్వే చేసిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఇస్తామన్న గౌరవ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. నమోదు పూర్తయిన వెంటనే డబ్బులు ఇస్తామని చెప్పినప్పటికీ మేడ్చల్ జిల్లాలో మాత్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ఎన్యూమరేటర్, సూపర్‌వైజర్‌లకు డబ్బులు అందలేదు.

40 రోజుల కష్టం..

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన సర్వేను గతేడాది నవంబర్ 6వ తేదీన ప్రారంభించింది. ఇందుకోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులను.. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లుగా నియమించుకుంది. ఇంటింటి సర్వే చేసిన ఎన్యూమరేటర్లకు రూ.10 వేలు, సూపర్‌వైజర్లకు రూ.12వేల గౌరవ వేతనంగా నిర్ణయించింది. సర్వే పూర్తయిన తర్వాత డేటా నమోదుకు ప్రత్యేకంగా ఆపరేట్లను నియమించుకున్నారు. ఇందుకోసం వారికి ఒక్కో కుటుంబ ఫారంలో ఉన్న సమాచారాన్ని నమోదు చేసేందుకు గాను రూ.30 ఇస్తామని నిర్ణయించారు. ఈ క్రమంలో నవంబరు 6వ తేదీన ప్రారంభమైన సర్వే, నమోదు డిసెంబర్ రెండో వారం వరకు కొనసాగింది. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేయగా వారి పనితీరును సూపర్‌వైజర్లు, అధికారులు పర్యవేక్షించారు. అయితే, 'ఇంటింటికీ వెళ్లి సర్వేచేసే సమయంలో ఎంతోమంది సర్వేకు నిరాకరించారు. కొన్నిచోట్ల ఛీత్కారాలు ఎదురైనా ప్రజలను ఒప్పించి, వివరాలు సేకరించారు ఎన్యూమరేటర్లు. నమోదు పూర్తయిన వెంటనే డబ్బులు తమ ఖాతాల్లో జమ చేస్తామని, బ్యాంకు ఖాతా నంబర్లు తీసుకున్నప్పటికీ మేడ్చల్ జిల్లాలో ఒక్కరికి కూడా ఇంతవరకు డబ్బులు జమచేయలేదని ఎన్యూమరేటర్లు వాపోతున్నారు. అయితే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాత్రం ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు గౌరవ వేతనం ఇచ్చినట్లు ప్రకటించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేకు నెల రోజులు, నమోదుకు మరో 10 రోజులు కష్టపడాల్సి వచ్చిందని, మొత్తంగా 40 రోజుల పాటు కష్టపడినప్పటికీ ఇప్పటికీ చిల్లిగవ్వ ఇవ్వలేదని వారు మండిపడుతున్నారు.

వేలల్లో ఎన్యూమరేట్లు, సూపర్‌వైజర్లు

సమగ్ర సర్వేకు 10 మంది ఎన్యూమరేట్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున నియమించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలు, ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లలో వందల సంఖ్యలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు సర్వే కోసం పనిచేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పనిచేసిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల వివరాలను ఒకసారి పరిశీలిస్తే.., మేడ్చల్ మున్సిపాలిటీలో 128 మంది ఎన్యూమరేటర్లు, 13 మంది సూపర్‌వైజర్లు, పోచారం మున్సిపాలిటీలో 91 మంది ఎన్యూమరేటర్లు, 11 మంది సూపర్‌వైజర్లు, జవహర్‌నగర్ కార్పొరేషన్లలో 229 మంది ఎన్యూమరేటర్లు, 14 మంది సూపర్‌వైజర్లు, పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో 245 మంది ఎన్యూమరేటర్లు, 26 మంది సూపర్‌వైజర్లు, నాగారంలో 128 మంది ఎన్యూమరేటర్లు, 13 మంది సూపర్‌వైజర్లు, కీసరలో 81 మంది ఎన్యూమరేటర్లు, 8 మంది సూపర్‌వైజర్లు, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 119 మంది ఎన్యూమరేటర్లు, 14 మంది సూపర్‌వైజర్లు పని చేశారు. అలాగే, గుండ్ల పోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీలు, మేడ్చల్, శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాల్లో వందల సంఖ్యలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పనిచేశారు. ఒక్క మేడ్చల్ మున్సిపాలిటీ తీసుకుంటే ఎన్యూమరేటర్లకు రూ.12.8 లక్షలు, సూపర్‌వైజర్లకు రూ.1.56 లక్షలు చెల్లించాల్సి ఉంది. ఇలా నియోజకవర్గం మొత్తమ్మీద రూ.కోట్లలో చెల్లించాల్సి వుంది. అలాగే, డేటా నమోదు ఆపరేటర్లకు కూడా డబ్బులు ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం ఖాతాలో జమచేయాలని ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు కోరుతున్నారు.

అనుమానంతో భార్యపై కిరాతకం..

చనిపోయిందని భావించి పీఎస్‌లో లొంగిపోయిన భర్త
తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు
చైతన్యపురి పీఎస్ పరిధిలో ఘటన

భార్య పిల్లలతో నిందితుడు

ఎల్బీనగర్ , ఫిబ్రవరి 7: భార్యపై అనుమానంతో గొడవపడిన భర్త ఆమె తలను గోడ కేసి కొట్టడంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. దాడిలో ఆమె చనిపోయిందని భావించిన భర్త పోలీసు స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయాడు. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ తాటికోలుకు చెందిన పబ్బ వెంకటేశ్(36), సునీత (33)కు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం వారు నగరానికి వచ్చి చైతన్యపురిలోని ఆర్కేపురంలో నివసిస్తున్నారు. వెంకటేశ్ ఆటో డ్రైవర్‌గా చేస్తుండగా సునీత ఇండ్లలో పనులు చేస్తోంది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా సునీత వేరే వ్యక్తులతో అక్రమ సంబంధం పెట్టుకుందని వెంకటేశ్‌కు అనుమానం ఉంది. ఈ విషయంలో గతంలో అనేకసార్లు భార్య భర్తల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం వెంకటేశ్, సునీతతో మరోసారి గొడవ పడ్డారు. ఈ క్రమంలో కోపంతో వెంకటేశ్.. సునీత తలను గోడకేసి కొట్టాడు. దీంతో సునీతకు తీవ్రంగా గాయపడి రక్తం రావడంతో పాటు అపస్మారక స్థితిలోకి చేరుకుంది. దీంతో సునీత చనిపోయిందని భయపడిన వెంకటేశ్ ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఘటన జరిగిన ప్రాంతం చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో ఎల్బీనగర్ పోలీసులు చైతన్యపురి పోలీసులకు సమాచారం ఇచ్చారు. చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన సునీతను ఓమ్ని ఆస్పత్రిలో చేర్పించారు. సునీత సోదరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారిపై లైంగిక దాడి

పాఠశాల ఎదుట ఆందోళనకు దిగిన తల్లిదండ్రులు

శంషాబాద్ రూరల్/మంచాల, ఫిబ్రవరి 7: అభం శుభం తెలియని చిన్నారి పట్ల స్కూల్ బస్సు డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నారి తల్లిదండ్రులు తెలిపిన ప్రకారం, శంషాబాద్ పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 1వ తరగతి చదువుతున్న విద్యార్థినను ఈ నెల 4న విహార యాత్ర కోసం మంచాల మండలంలోని సిరి నేచురల్ రిసార్ట్‌కు తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లిన తరువాత ఒక చిన్నారి మాత్రం వస్తుందని ఇన్‌చార్జి ఉపాధ్యాయురాలికి చెప్పడంతో ఆమె బస్సు డ్రైవర్ జోసఫ్ రెడ్డిని తోడుగా పంపించారు. అదే అదనుగా భావించిన సదరు డ్రైవర్ చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో చిన్నారికి రక్తస్రావం కావడమే కాకుండా నొప్పి ఏర్పడింది. ఇంటికి వెళ్లిన తరువాత చిన్నారి విషయాన్ని తన తల్లికి చెప్పింది. దీనిపై ఆరా తీయగా బస్సు డ్రైవర్ చేతితో చేసిన పాడు పనిని చిన్నారి తల్లికి తెలిపింది. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు శుక్రవారం చేరుకొని విషయాన్ని ప్రిన్సిపాల్ సహా ఉపాధ్యాయులకు తెలిపారు. పాడుపని చేసిందెవరో చూపించాలని చిన్నారిని అడుగగా స్కూల్ వ్యాన్ డ్రైవర్ జోసఫ్‌ను చూపించింది. దీంతో పాఠశాల యాజమాన్యం స్కూల్‌లో ఉన్న డ్రైవర్లందరినీ ఎన్నిసార్లు మార్చి, మార్చి చూపించినా చిన్నారి మాత్రం జోసఫ్‌రెడ్డినే చూపించింది. దీంతో తల్లిదండ్రులు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పాఠశాల ఎదుట ఆందోళన దిగారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు సైతం ఆందోళనలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను ఆరెస్టు చేసి, అక్కడి నుంచి తరలించారు. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఐ బాలరాజు హామీ ఇచ్చారు. ఘటన మంచాల మండలంలో జరగడంతో వెంటనే సదరు బస్సు డ్రైవర్ జోసఫ్ రెడ్డిని మంచాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చిన్నారులపై అఘాయిత్యానికి పాల్పడిన డ్రైవర్‌ను ఉరి తీయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంచాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

12న సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి

రవీంద్రభారతి, ఫిబ్రవరి7: మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5000 కోట్ల నిధులు మంజూరు చేయాలని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉగ్గే శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ, మున్నూరు కాపులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని తెలిపారు.ఈ నెల 12న సీఎం రేవంత్ రెడ్డి ఇల్లును ముట్టడించనున్నట్లు తెలిపారు. బత్తుల రాములు, అమరం శ్యామ్ కుమార్, వెంపటి సోమన్న, ప్రకాష్, మహేశ్, పుప్పాల ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చివరి దశకు ఏకో పార్క్ నిర్మాణ పనులు

- రూ.12లక్షలతో గ్లో సైన్ బోర్డుల ఏర్పాటు
- త్వరలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): కొత్వాల్‌గూడ ఏకో టూరిజం పార్క్ నిర్మాణ పనులు కొలిక్కి వచ్చాయి. ఏడాది కాలంగా ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతుండగా... ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రాజెక్టు పురోగతిపై అధికారులు చర్చించారు. వాస్తవానికి ఏడాది కిందటే 70శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. హైదరాబాద్ పర్యాటకానికి పన్నె తెచ్చే ఈ ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం భారీ వ్యయంతో చేపట్టింది. పచ్చని పరిసరాలు, అతిపెద్ద పక్షిశాల, అక్వేరియంతోపాటుగా వినోద కేంద్రంగా తీర్చిదిద్దారు. తదనంతరం ప్రభుత్వం మారడంతో.. పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్లు, కాలి బాటలు, స్కైవాక్ బోర్డులు, యాంపి థియేటర్ వంటి మైనర్ పనుల్లో జాప్యం జరిగింది. దీంతో సివిల్ పనుల కోసం పలుమార్లు టెండర్లు పిలవగా, కొన్ని రద్దుచేసి మరోసారి టెండర్లను ఆహ్వానించి ప్రాజెక్టు పనులను కట్టబెట్టారు. తాజాగా ప్రాజెక్టు చివర దశకు చేరుకోవడంతో 125 ఎకరాల విస్తీర్ణంలో ఉండే ఈ పార్కుకు సంబంధించి రూ.12లక్షలతో పార్క్ గ్లో సైన్ బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. ప్రారంభోత్సవంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. మహానగర జంట జలాశయాలకు సమీపంలో ఉన్న ఏకో టూరిజం పార్క్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని నగరవాసులు కోరుతున్నారు.

సందడిగా పంజాబ్ బ్యాంక్ హోమ్‌లోన్ ఎక్స్‌పో

కార్యక్రమంలో మాట్లాడుతున్న క్రెడి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి

శేరి లింగంపల్లి, ఫిబ్రవరి 7: (నమస్తే తెలంగాణ): గచ్చిబౌలిలోని లే మెరీడియన్ హోటల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ హోమ్ లోన్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా జరిగింది. క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సమయం లోను అనేక అపోహలు నెలకొన్నాయని కానీ, అందుకు విరుద్ధంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. గత కొన్నేండ్లుగా ప్రపంచంలో మోస్ట్ లివేబల్ సిటీగా నగరం పేరొందినదని తెలిపారు. కాగా, ప్రస్తుతం రాష్ట్ర రియల్ రంగంపై అపోహలు నెలకొంటున్నాయని వాటిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు. సామాన్యుడి సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యంగా క్రెడాయ్ సేవలందిస్తుందని పేర్కొన్నారు. అనుమతితో నిర్మితమవుతున్న ప్రాజెక్టులు మధ్యతరగతి సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత మూడేండ్లుగా 7 నుంచి 8 లక్షల ఇండ్లు సిద్ధం చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. సంవత్సరానికి లక్ష యూనిట్లు అమ్ముడవుతుండగా అందులో 50,000 యూనిట్లు ఐటీ పరిశ్రమకు చెందిన వారే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కేవలం హైదరాబాద్ నగరం వెస్ట్ సైడ్‌ను దృష్టిలో రియల్ ధరలు అధికంగా ఉన్నాయని అనడంలో అర్థం లేదని, తూర్పు, దక్షిణ తూర్పు ప్రాంతాల్లో ధరలు అందుబాటులో ఉన్నాయని గమనించాలని తెలిపారు. నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రియల్ రంగాన్ని అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ డిప్యూటీ జోనల్ హెడ్ సంజయ్ గోవిందరావులతో పాటు పలువురు ప్రముఖులు రియల్ ఎస్టేట్ బిల్డర్లు తదితరులు ఈ ఎక్స్ లో పాల్గొన్నారు.

యాదాద్రి జిల్లాలో హల్‌చల్ చేసిన అడవి దున్న మృతి

చౌటుప్పల్ రిజర్వ్ ఫారెస్టులో పంచనామా

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 7 : యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వారం రోజులుగా సంచరిస్తూ ప్రజలన భయభ్రాంతులకు గురి చేసిన అడవి దున్న శుక్రవారం మృతిచెందింది. గత నెల 30న ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో రైతులకు కనిపించిన అడవి దున్నను పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు డ్రోన్ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఐదు రోజుల పాటు కనిపించలేదు. గురువారం చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామ పరిసరాల్లో సంచరిస్తుందన్న విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అడవి దున్నను పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో నెహ్రూ జంతు ప్రదర్శనశాలకు చెందిన వైద్య సిబ్బంది షహనాజ్‌పై దాడి చేసి పారిపోయింది. గాయపడ్డ షహనాజ్‌ను అటవీ శాఖ సిబ్బంది ఆసుపత్రికి తరలించి అడవి దున్నను వెంబడించారు. అదే రోజు సాయంత్రం వలిగొండ మండలం సంగెం గ్రామంలో స్థానికులకు కనిపించింది. రాత్రి కావడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు.

శుక్రవారం సాయంత్రం భువనగిరి మండలంలోని రెడ్డినాయక్‌తండా సమీపంలో కనిపించగా.. పశువైద్య డాక్టర్ హకీం, డాక్టర్ ప్రవీణ్ గన్‌తో మత్తు ఇంజక్షన్ చేశారు. మత్తు ఇచ్చిన తర్వాత గంటపాటు తిరిగి మృతిచెందింది. 9రోజులుగా ఎడతెరిపి లేకుండా సంచరించడం, మేత మేయకపోవడంతో తీవ్ర అలసటకు గురై అడవిదున్న మృతిచెందిందని ఫారెస్టు అధికారులు తెలిపారు. దానికి డీఎఫ్ఓ నేతృత్వంలో అటవీ శాఖ అధికారులు రమేశ్ నాయక్, సతీశ్‌బాబు సిబ్బందితో కలిసి చౌటుప్పల్ రిజర్వు ఫారెస్టుకు తరలించి శవ పంచనామా నిర్వహించి పాతిపెట్టారు.

తెలంగాణ బెంగాలీ ఫిలిం ఫెస్టివల్ ప్రారంభం

రైటాప్:- బంజారాహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ లో బెంగాలీ ఫిలిం ఫెస్టివల్ ప్రారంభిస్తున్న జయేశ్ రంజన్ తదితరులు..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 7: బెంగాలీ సినిమాలను ఇష్టపడే నగరవాసులకు కనువిందు చేసేలా మూడు రోజుల పాటు కొనసాగే తెలంగాణ బెంగాలీ ఫిలిం ఫెస్టివల్ 'ఆయినా – 2025' శుక్రవారం సాయంత్రం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ఫిలిం ల్యాబ్లో ప్రారంభమైంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, హైదరాబాద్ బెంగాలీ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ఫిలిం ఫెస్టివల్ ను ఐటీ పరిశ్రమల శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ సినీ పరిశ్రమకు విశేష సేవలందించి ఇటీవల మృతి చెందిన బెంగాలీ దర్శకుడు శ్యామ్ బెనగల్‌కు నివాళులర్పించారు. ప్రాంతీయ సినిమా గొప్పతనం చాటి చెప్పేలా ఏడేళ్లుగా ఈ ఫిలిం ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని బెంగాలీ తమిళం, మలయాళం, ఒడియా, తెలుగు తదితర భాషలకు చెందిన ప్రాంతీయ చిత్రాలను ప్రదర్శిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఫిలిం ఫెస్టివల్ ను తిలకించేందుకు సినీ ప్రముఖులు జయప్రద, అపర్ణ సేన్, రాఖీ గుల్జార్, గౌతమ్ ఘోష్, శేఖర్ కమ్ముల, ప్రొసేంజిత్ చటర్జీ, మూన్ మూన్ సేన్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం సూరజ్ కా సాత్ వా ఘోడా, గ్యాంగ్‌స్టర్ సినిమాలను ప్రదర్శించారు. ఫెస్టివల్లో భాగంగా శనివారం పరమ, జూనున్, నానా హి, పథబిక్ , చాల్ చిత్ర తదితర సినిమాలను ప్రదర్శించనున్నారు. ఆదివారం ఇట అమదేర్ గోల్పో, బేలైన్, దో అంశ్ తదితర సినిమాలను ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మామిడి హరికృష్ణ, డా.రఘురాం, మౌసుమీ చౌదరి, జాయ్‌కుమార్ దత్త పాల్గొన్నారు.

9న బీసీ మేధావుల చర్చావేదిక

సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

కాచిగూడ, ఫిబ్రవరి 7: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వాటికి చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. బీసీల జనాభా దమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు లక్డీకాపూల్‌లోని అశ